650) రామక్రియ / హిందోళం

ప॥ నారాయణుడే సర్వనాయకుడు। వేరేదు రాశలు వెదక జోటేదయ్యా ॥

చ॥ ఆకస మొకపాదము అట్టె భూమొక పాదము। పైకొని యొకపాదము పాతాళము।
యేకమై వాడేడనున్నా యిందులోవారే జీవులు। ఆకడ బరులగొల్చేమన జోటేదయ్యా ॥

చ॥ కడుపులో జగములు కాయ మిన్నిటాధారము। యెగలచోటనెల్లా యీతనిమాయే।
కడుబోరా దీతడే కారణ మందరికి। తడవి మరుపాయాల దగుల జోటేదయ్యా ॥

చ॥ చేతన్య మీతనిది సృష్టి యీతనిఘటన। ఆతుమ శ్రీవేంకటేశు డంతర్యామి।
రాతిరిబగలు దానే రక్షకుడు మనలకు। పోతరించి ఇకమెచ్చి పొగడ జోటేదయ్యా ॥